నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

ఆదివారం 1 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 1, 2023 | MEDAK | పేజీలు PAGES : 12



నంగునూరు మండలం నర్మెటలో ఆయిల్‌పామ్ కర్మాగారానికి భూమిపూజ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

## ఆయిల్‌పామ్ రైతుకు సర్కారు ప్రోత్సాహం

### ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

- ఊరూరా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి
- తెలంగాణలో 20లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం
- పర్యావరణ సమతుల్యతకు ఆయిల్‌పామ్ తోటలు దోహదం
- రూ.300 కోట్లతో ఫ్యాక్టరీ పనులు ఏడాదిలో పూర్తిచేస్తాం
- ఫ్యాక్టరీలో అధునాతన సౌకర్యాలు, ఆయిల్‌తో పాటు రిఫైనరీ యంత్రం
- ఆయిల్‌పామ్ పిప్పితో కోళ్లు, పశువులకు దాణా, 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- నంగునూరు మండలం నర్మెటలో ఆయిల్‌పామ్ కర్మాగారానికి శంకుస్థాపన
- పెద్ద ఎత్తున హాజరైన రైతులు

**ఆయిల్‌పామ్ రైతుకు ప్రభుత్వం సబ్సిడీలు,** ప్రోత్సాహకాలు, డ్రిప్ అందిస్తూ సాగును ప్రోత్సహిస్తున్నదని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. నంగునూరు మండలం నర్మెటలో ఆయిల్‌పామ్ కర్మాగారానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన భారీ సమావేశంలో మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ సాగుతో అన్నదాతల అధిక ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయిల్‌పామ్ పంటకు అధిక డిమాండ్ ఉందని, సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. నర్మెటలో నిర్మించే ఫ్యాక్టరీలో అధునాతన సౌకర్యాలు, క్రూడ్ ఆయిల్‌తో పాటు రిఫైనరీ యంత్రం ఉంటుందన్నారు. రూ.300 కోట్లతో నిర్మించే ఫ్యాక్టరీ పనులు ఏడాదిలోపు పూర్తిచేయిస్తామని తెలిపారు.

*– సిద్దిపేట అర్బన్/నంగునూరు, సెప్టెంబర్ 30*

మధ్య పేజీల్లో..

- ఈ పంట సాగుతో అధిక ఆదాయం... అంతర పంటలు సాగుచేసుకోవచ్చు
- సాగుకు మన నేలలు అనుకూలం
- ప్రపంచవ్యాప్తంగా బాగా డిమాండ్ ఉన్న పంట
- సాగుచేస్తే ప్రతినెలా ఆదాయం
- ఎకరాకు 12నుంచి 15 టన్నుల దిగుబడి

**పంట సాగుకు మన నేలలు** అనుకూలంగా ఉన్నాయని, తెలంగాణలో 20లక్షల ఎకరాల్లో సాగు చేయాలని సీఎం కేసీఆర్ లక్ష్యం నిర్దేశించినట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. వరి, పత్తి పంటలతో ఎకరానికి రూ.25 వేల నుంచి రూ.30 వేల ఆదాయం వస్తే పామాయిల్‌తో రూ.లక్షా యాభై వేలు వస్తాయన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు అవగాహన సదస్సులు నిర్వహించి రైతులు సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు.



లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రం అందజేస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

'గృహలక్ష్మి'తో సొంతింటి

## కల సాకారం

- నిరుపేదలకు గూడు కల్పించడమే సీఎం కేసీఆర్ లక్ష్యం
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- పని చేసే ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలి
- కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్లలో వేల కోట్ల అవినీతి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- మూడు వేల మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

8



అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న రేగోడ్ మండల నాయకులు

## బీఆర్‌ఎస్ జోష్

- పార్టీలో పెరుగుతున్న చేరికలు
- కేడర్‌లో నూతనోత్సాహం
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో 200 మంది చేరిక
- ప్లంబర్, ఆటో యూనియన్, ఎలక్ట్రీషియన్ యూనియన్ల సంఘీభావం
- కాంగ్రెస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానించిన అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్
- హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి ఉపసర్పంచ్ చేరిక

8

**చేరికలతో బీఆర్‌ఎస్‌లో నూతనోత్సాహం కనిపిస్తున్నది.** సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారు. శనివారం రామాయంపేటలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో 200 మంది, వట్‌పల్లి మండలం పోతులబొగూడలో అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో సంగమేశ్వర్ తండా, మర్వెల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కొండాపూర్‌లో తమ్మలిబాయితండా కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ మోహన్ నాయక్‌ను హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిపారన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మితే నట్టేట ముంచుతారని, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతపై దృష్టి పెట్టాలని సూచించారు.

*- అందోల్ / రామాయంపేట/ కొండాపూర్, సెప్టెంబర్ 30*

## అర్హులందరికీ దళితబంధు




కార్యక్రమంలో మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

- దళితుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలి
- ఆసక్తి, అనుకూలతల ఆధారంగా యూనిట్ల ఎంపిక చేసుకోవాలి
- సీఎం కేసీఆర్‌కు మరోసారి పట్టం కట్టాలి
- ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి
- దళితబంధు కొనసాగాలంటే మళ్లీ బీఆర్‌ఎస్‌ను దీవించాలి
- రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం
- నారాయణఖేడ్‌లో రెండో విడుత లబ్ధిదారులకు అవగాహన సదస్సు

3